RNI-TELTEL/2017/72695

15 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :192

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## లక్ష వినాయక మట్టి విగ్రహాల పంపిణీ

గణేశ్ నవరాత్రుల్లో ఎకో ఫ్రెండ్లీ ప్రతిమలను

ప్రోత్సహిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

జీహెచ్ఎంసీ 150 వార్డు కార్యాలయాల్లో అందుబాటులో

హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో మరో 50 ప్రాంతాల్లో పంపిణీ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వినాయక చవితి పండగను పురస్కరించుకుని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. వినాయక చవితి పండగ సందర్భంగా లక్ష మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయనుంది. ఈ మేరకు వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రులు కేటీఆర్, గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ బి.వినోద్ కుమార్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ప్రారంభించారు. ఆ తర్వాత తెలంగాణ సచివాలయంలో హెచ్ఎండిఏ అధికారులు సీఎస్ శాంతికుమారికి వినాయక మట్టి ప్రతిమను అందజేశారు.గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా సెప్టెంబర్ 14 నుంచి లక్ష మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేస్తోంది. సెప్టెంబర్ 14 నుంచి 17వ తేదీ వరకు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో హెచ్ఎండిఏ వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేయనుంది. 40 కేంద్రాల్లో పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఈడీ కాదు..
## మోదీ నోటీస్ వచ్చింది

ఈడీ నోటీసులపై పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదు: ఎమ్మెల్సీ కవిత

తనకు నోటీసులు వచ్చాయని, న్యాయసలహా తీసుకుంటున్నట్లు చెప్పిన కవిత

రాజకీయ కక్షతో వచ్చిన నోటీసులు కాబట్టి అంతగా స్పందించాల్సిన అవసరం లేదని వెల్లడి

టీవీ సీరియల్‌లా లాగుతున్నారని కవిత వ్యాఖ్య



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో వచ్చింది ఈడీ నోటీసు కాదు మోడీ నోటీసు అన్నారు ఎమ్మెల్సీ కవిత. దాన్ని పెద్దగా సీరియస్ గా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈడీ నోటీసుపై తమ లీగల్ టీం పరిశీలిస్తుందన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసును ఏడాది కాలంగా టీవీ సీరియల్ గా సాగదీస్తున్నారు. కాబట్టి పెద్దగా ఆ లోచించాల్సిన అవసరం లేదని కొ ట్టిపారేశారు. ఎలక్షన్స్ వచ్చాయి కాబట్టి కొత్త ఎపిసోడ్ తీస్తున్నారంటూ చురకలం టించారు. ఇది రాజకీయ కక్షతో పంపించిందని స్పష్టం చేశారు. ఎమ్మె ల్సీ కవితకు ఈడీ మళ్లీ నోటీసులుఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో వచ్చిన ఈడీ నోటీసుపై లీగల్ టీమ్ తో సంప్రదిం పులు జరుపుతా మని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. లీగల్ టీమ్ సూచనలు, సలహాల మేరకు ముందు కు సాగుతా మన్నారు. తమ లాయర్లు ఏం చెప్తే అలా చేస్తామన్నారు ఎమ్మెల్సీ కవిత. తాము ఏ పార్టీకి బీ టీమ్ కాదని ఎమ్మె ల్సీ కవిత స్పష్టం చేశారు. కేంద్రంలో అమిత్ షాతో సమావేశం అయ్యారన్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. ఎవరితో సమావేశం అవ్వాల్సిన అవసరం తమకు లేద న్నారు. తెలంగాణ ప్రజలతో అభివృద్ధి కోసమే సమావేశం అవుతామని చెప్పారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఎమ్మెల్సీ కవితకు సెప్టెంబర్ 14వ తేదీన ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది.సెప్టెంబర్ 15న ( శుక్రవారం )న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ విచారణలో ఇప్పటికే ఈడీ కవితను మూడు సార్లు విచారించింది. మార్చి 16,20,21 తేదీల్లో కవితను విచారించిన ఈడీ.. ఈక్రమంలో మరోసారి నోటీసులు జారీ చేసి సెప్టెంబర్ 15న విచారణకు రావాలని ఆదేశించింది.

## చంద్రబాబును అరెస్ట్ చేయించింది బీజేపీనే..

సీపీఐ నారాయణ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేయించింది బీజేపీ ప్రభుత్వమే అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నారాయణగూడ వైఎంసీఏ సిగ్నల్ వద్ద

వివరాలు 2లో..

## తమిళనాడు, కేరళ రాష్ట్రాలను హిందీ ఎలా కలుపుతుంది

- ఈసారి హిందీ భాషపై వ్యాఖ్యలు చేసిన ఉదయనిధి స్టాలిన్
- హిందీ దివస్ సందర్భంగా అమిత్ షా ప్రసంగం
- యావత్ దేశాన్ని హిందీ ఏకం చేస్తుందన్న అమిత్ షా
- హిందీ ఒక్కటే గొప్ప భాష అనే భావనను బీజేపీ విడనాడాలని హితవు

వివరాలు 2లో..



## టీఎస్ ఆర్టీసీ బిల్లుకు గవర్నర్ ఆమోదం

ఆర్టీసీ ఉద్యోగులకు తమిళిసై శుభాకాంక్షలు

ప్రభుత్వ ఉద్యోగులుగా కొత్త రోల్ ప్రారంభించారంటూ వ్యాఖ్య

నెల రోజుల పాటు బిల్లును పరిశీలించిన గవర్నర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లుకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఎట్టకేలకు ఆమోదం తెలిపారు. దాదాపు నెల రోజుల పాటు బిల్లును నిశితంగా పరిశీలించి, న్యాయ సలహా తీసుకున్న తర్వాత గురువారం సంతకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులుగా కొత్త రోల్ ప్రారంభించారంటూ వ్యాఖ్యానించారు. ఉద్యోగులకు భవిష్యత్తులో

వివరాలు 2లో..




## సనాతన ధర్మ నాశనమే వారి ప్లాన్..

ప్రతిపక్షాలపై మోదీ ఘాటు వ్యాఖ్యలు

వివరాలు 2లో..

## రైతులకు నష్ట పరిహారం ఇవ్వండి..

అప్పుడే ప్రాజెక్టు పనులు ప్రారంభించండి



హైదరాబాద్(శుభ తెలంగాణ): పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు ప్రారంభించే ముందు భూమిని కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

వివరాలు 2లో..

## డెంగ్యూలో కొత్త రకం...
## చాలా డేంజర్

హైదరాబాద్(శుభ తెలంగాణ): సీజనల్ వ్యాధులతో ఇప్పటికే ఊపిరాడనివ్వని పరిస్థితుల్లో ఉంటే.. ఇప్పుడు డెంగ్యూ వైరస్ వేరియంట్ మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ఈ మ్యుటేషన్ ను అధికారులు నోయిడాలో కనుగొన్నారు. ఈ కొత్త జాతితో అంటు వ్యాధులు, అనారోగ్యాల ప్రమాదాన్ని మరింత పెంచింది. ఈ వైరస్ నుంచి మనల్ని, మన చుట్టూ ఉన్న

వివరాలు 2లో..





# తమిళనాడు, కేరళ రాష్ట్రాలను హిందీ ఎలా కలుపుతుంది

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కుమారుడు, తమిళనాడు క్రీడల శాఖ మంత్రి, సినీ నటుడు ఉదయనిధి స్టాలిన్ ఇటీవల సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీశాయి. బీజేపీ, హిందూ సంఘాలు ఉదయనిధి వ్యాఖ్యలపై నిప్పులు చెరిగాయి. సనాతన ధర్మం ఓ మహమ్మారి వంటిదని, దాన్ని నిర్మూలించకపోతే చాలా ప్రమాదమని ఉదయనిధి వ్యాఖ్యానించారు. అయితే ఆ వ్యాఖ్యల తాలూకు రగడ సమసిపోకముందే ఉదయనిధి మరోసారి వివాదానికి తెరలేపారు. ఈసారి ఆయన హిందీ భాషపై వ్యాఖ్యలు చేశారు. హిందీ దివస్ (హిందీ భాషా దినోత్సవం) సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రసంగాన్ని ఉదయనిధి టార్గెట్ చేశారు. భారతదేశంలోని వైవిధ్యాన్ని హిందీ ఏకం చేస్తుందని, హిందీ ఏ భాషతోనూ పోటీపడదని అమిత్ షా అన్నారు. దేశ ప్రజలను ఏకం చేసే మార్గం హిందీ భాష అని పేర్కొన్నారు. దీనిపై ఉదయనిధి స్టాలిన్ స్పందించారు. ఓ నాలుగైదు రాష్ట్రాల్లో మాట్లాడే భాష దేశాన్ని ఏకం చేస్తుందా? అని ప్రశ్నించారు. హిందీపై అమిత్ షా మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారని,
హిందీ మాత్రమే గొప్ప భాష అనే ఆలోచనను బీజేపీ విడనాడాలని హితవు పలికారు. తమిళనాడు రాష్ట్రంలో తమిళం మాట్లాడతారు, కేరళలో మలయాళం మాట్లాడతారు... ఈ రెండు రాష్ట్రాలను హిందీ కలుపుతుందా, సాధికారత ఎక్కడి నుంచి వస్తుంది? అని ఉదయనిధి ప్రశ్నించారు. హిందీ వల్లే అభివృద్ధి సాధ్యం అనేలా మాట్లాడడం సరికాదని హితవు పలికారు.

# డెంగ్యూలో కొత్త రకం... చాలా డేంజర్

- మొదటి పేజి తరువాయి
వారిని సురక్షితంగా ఉంచుకో వడానికి DEN2 లక్షణాలు, కారణాలు, నివారణ చర్యలేంటో తెలుసుకోవాల్సిన అవసరం చాలా ఉంది.

**DEN2 అంటే ఏమిటి?**

డెంగ్యూ అనేది దోమల ద్వారా సంక్రమించే వైరల్ ఇన్ఫెక్షన్. ఈ వ్యాధికి కారణమయ్యే వైరస్‌ను డెంగ్యూ వైరస్ అంటారు. డెంగ్యూ వైరస్ నాలుగు సెరోటైప్‌లు DENV-1, DENV-2, DENV-3, DENV%-4. అంటే ఇది వివిధ డెంగ్యూ వేరియంట్‌లతో పదేపదే సోకవచ్చు. ప్రధానంగా ఈ వైరస్ ఆడ దోమలు, ఎడిసెజిప్టి, అల్బోపిక్టస్ ద్వారా వ్యాపిస్తుంది. ఈ దోమలు చికున్‌గున్యా, ఎల్లో ఫీవర్, జికా వైరస్‌లను కూడా వ్యాప్తి చేస్తాయి. DENV-2 అత్యంత తీవ్రమైన రకంగా పరిగణించబడుతుంది. ఇది ఇతర రకాల కంటే ఎక్కువ వేగంగా వ్యాపిస్తుంది.

**లక్షణాలు**

చిగుళ్ళు లేదా ముక్కు నుంచి రక్తస్రావం
తీవ్రమైన కడుపు నొప్పి
వాంతులు
వేగవంతమైన శ్వాస
అలసట, విశ్రాంతి లేకపోవడం

ఇది సాధారణ డెంగ్యూ సంక్రమణ కంటే ఎక్కువ లక్షణాలను కలిగి ఉంటుంది. కొన్నిసార్లు ప్రాణాంతకం కూడా కావచ్చు. సకాలంలో చికిత్స అందకపోతే చాలాసార్లు వ్యక్తి చనిపోవచ్చు కూడా.

**నివారణ చిట్కాలు**

వైరస్ వ్యాప్తిని నివారించడానికి, కొన్ని నివారణ చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. ముందుగా బయటకు వెళ్లేటప్పుడు ఫుల్ స్లీవ్ షర్టులు, ప్యాంటు వంటి రక్షణ దుస్తులను ధరించాలి. రెండవది, వారు తమ ఇళ్ల నుంచి దోమలను దూరంగా ఉంచడానికి దోమల వికర్షకాలు, కాయిల్స్ ఉపయోగించాలి. మూడవది, దోమలు ఇంట్లోకి ప్రవేశించకుండా ఉండటానికి కిటికీలు, తలుపులు ఎల్లప్పుడూ మూసి ఉంచాలి. చివరగా, నీటి కుంటలు లేదా నీటి నిల్వలు వంటి దోమల పెంపకం ఎక్కువగా ఉండే ప్రాంతాలు చుట్టుపక్కల లేకుండా చూసుకోవాలి.
డెంగ్యూకి సంబంధించిన ఏవైనా లక్షణాలు కనిపిస్తే వైద్య సహాయం తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి లేదా కీళ్ల నొప్పులు వంటి ఏవైనా సంకేతాలు లేదా లక్షణాలు కనిపిస్తే డెంగ్యూ పరీక్ష చేయించుకోవాలి. ఇన్ఫెక్షన్ నుంచి విజయవంతంగా కోలుకోవడానికి ముందస్తు రోగ నిర్ధారణ, చికిత్స చాలా కీలకం.
DEN2 సంక్రమణ నివారణ చర్యలతో పాటు, పరిసర ప్రాంతాల్లో దోమల నియంత్రణకు కూడా చర్యలు తీసుకోవాలి. నీటి నిల్వలు లేకుండా చూసుకోవడంతో పాటు, పరిసరాల్లో దోమలు పెరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను తొలగించాలి. దోమల ద్వారా సంక్రమించే వ్యాధులపై అవగాహన ప్రచారాలు వంటి కమ్యూనిటీ-ఆధారిత కార్యక్రమాలు.. దేశంలోని ఇతర ప్రాంతాలలో %ణజుచీ%2 వ్యాప్తిని అరికట్టడంలో సహాయపడతాయి.

**చికిత్సజి**

DENV-2 చికిత్సకు ముందు వైరోలాజికల్, సెరోలాజికల్ పరీక్ష చేయించుకోవాలి. మొదటి వారంలో సేకరించిన రోగి నమూనాల సెరోలాజికల్, వైరోలాజికల్ పరీక్ష తరువాత, మందులతో చికిత్స ప్రారంభమవుతుంది.

# నూతన ప్రయోగాలతో మరెన్నో కనిపెట్టాలి



ఇంజనీరింగ్ విభాగంలో నూతన ప్రయోగాలు చేసి మరెన్నో కనిపెట్టాలని,

సమాజంలో నాణ్యమైన పరికరాలకు ప్రత్యేక ఆదరణ లభిస్తుందని టీ ఎస్ ఐ ఐ సి వైస్ చైర్మన్ నరసింహా రెడ్డి, ఐ ఏ ఎస్ . ఎస్. హెచ్. సి. శేఖర్ లు అన్నారు. హెచ్ ఐ సిసి నోవాటెల్ లో జరిగిన ఐబీజ్ టీవీ బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఈ క్యు ఐ సి. డైస్ మరియు మౌల్డ్స్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్స్ ఎస్. హెచ్. పి. కృష్ణ, మరియు ఎస్. హెచ్. టి. రాజేంద్రప్రసాద్ లు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..
హైదరాబాద్ గత 28 సంవత్సరాలలో, అధిక ఖచ్చితత్వం, అధిక నాణ్యత, స్థిరమైన మరియు ఉత్పాదక సాధనాల తయారీ మరియు సరఫరాలో అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు. జిగ్స్, ఫిక్చర్స్, గేజ్‌లు, ప్రెస్ టూల్స్ మరియు ప్రెసిషన్ ఏరోస్పేస్, పవర్, ఆటోమొబైల్ మొదలైన వివిధ రకాల పరికరాలను అందించే మెషిన్ కాంపోనెంట్‌లని అన్నారు. %×ూ% 9001: 2015 నాణ్యతా ప్రమాణాలను కలిగిన మరియు మా %ూవీ% యూనిట్ %జుచీ% 9100: 2018 సాంకేతికంగా %=వజ ఐ%9100 యూనిట్లకు సమానమైనదిగా ధృవీకరించబడిన గుర్తించదగా కంపెనీ అని అన్నారు.
జై జవాన్, జై కిసాన్, జై వ్యాపారి’ అనే ట్యాగ్‌లైన్ ఆధారంగా హైబిజ్ టీవీ తొలిసారిగా బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డులను నిర్వహించిడం ఆనందదాయకమని మరియు అద్భుతమైన స్పందన లభించిందని పేర్కొన్నారు.

# నియంత పాలనను ప్రజలు గమనిస్తున్నారు




వై ఎస్ ఆర్ సి పి నిరంకుశ పాలనకు ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని తెలంగాణ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహణ కార్యదర్శి పాతూరి వెంకట్రావు అన్నారు.
శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని వివేకానందనగర్ కమాన్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనగా వివేకానంద నగర్ డివిజన్ జనరల్ సెక్రటరీ పాతపాటి ఆంజనేయులు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు వివేకానంద నగర్ కాలనీ వాసులు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి పాతూరి వెంకట్రావు, కంకణాల వెంకటసుబ్బయ్య, రాష్ట్ర నాయకులు శ్రీరామోజు శివకుమార్ , కూకట్పల్లి డివిజన్ అధ్యక్షులు వెంకటయ్య, చేవెళ్ల పార్లమెంట్ కాన్స్టెన్సీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్ఎస్ రాజు, హైదర్ నగర్ డివిజన్ అధ్యక్షులు హేమాద్రి నాయుడు, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు రాంబాబు, రాము, హరిబాబు, శ్రీనివాస్ , వెంకటేశ్వరరావు, యాదగిరి, యువ నాయకుడు ప్రసాద్, గారు సుధాకర్, వివేకానంద నగర్ డివిజన్ సలహాదారులు నరసయ్య, బాబురావు,వీరితో పాటుగా మేక శివరాం ప్రసాద్, దుర్గా ప్రసాద్, వెంకట్రావు, ఈశ్వర్ రావు, కోటేశ్వరావు, వేణు బాబు, శ్రీనివాస్, శివ శంకర్, తోకల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నా బాల్యమిత్రుడు గాంధీ మరణం వారి కుటుంబానికి తీరని లోటు:డా,,మల్లెబోయిన అంజి యాదవ్



: నా బాల్యమిత్రుడు 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న పాలపాటి గాంధీ మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని డా,,మల్లెబోయిన అంజి యాదవ్ అన్నారు.అనంతగిరి మండల పరిధిలోని వెంకట్రామపురం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన పాలపాటి గాంధీ పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి దహన ఖర్చుల నిమిత్తం వారి కుటుంబానికి తక్షణసాయంగా 5000 రూపాయలు అందించిన తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా,, అంజి యాదవ్.అనంతరం ఆయన మాట్లాడుతూ నా బాల్యమిత్రుడు 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న గాంధీ మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని కుటుంబంలో పెద్ద దిక్కున కోల్పోతే ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందో తెలిసిన వ్యక్తిని గాంధీ కుటుంబం అత్యంత నిరుపేద కుటుంబం అని వారి కుటుంబాన్ని చిన్ననాటి మిత్రుడుగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.అనంతరం వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి వారి కుటుంబానికి అండగా ఉంటానని అంజి యాదవ్ అన్నారు.వారి వెంట తెలంగాణ బీసీ సంఘం నాయకులు కతిమాల వెంకన్న, తదితరులు ఉన్నారు.



# సనాతన ధర్మ నాశనమే వారి ప్లాన్..

ప్రధాని నరేంద్ర మోదీ.. ప్రతిపక్షాలపై మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సనాతన ధర్మాన్ని అంతం చేసి, దేశాన్ని వెయ్యి సంవత్సరాల పాటు బానిసత్వంలోకి నెట్టాలని ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపక్ష భారత కూటమిపై తీవ్ర దాడి చేశారు. మధ్యప్రదేశ్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఆయన.. ఈ తరహా ఘాటు వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మంపై ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన డీఎంకే మంత్రి ఉదయనిధి స్టాలిన్.. ఆ ధర్మాన్ని ఆయన డెంగ్యూ, మలేరియాతో పోల్చారు. ఈ క్రమంలో ఈ విషయంపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. ఆయన చేసిన కామెంట్స్ ను చాలా మంది ఖండించారు కూడా. అయితే తాజాగా ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాం శంగా మారాయి. స్వామి వివేకానంద, లోక మాన్య తిలక్ వంటి ఎంతో మంది గొప్పవారికి స్ఫూర్తినిచ్చిన ‘సనాతన ధర్మాన్ని’ తుడిచి పెట్టేయాలని ప్రతిపక్ష ‘ఘమండియా’ (అహంకారపూరిత) కూటమి నేతలు చూస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. “నేడు వారు బహిరంగంగానే సనాతన ధర్మంపై దాడికి దిగారు. రేపు మనపైనా దాడి చేస్తారు. దేశ్యాప్తంగా ఉన్న సనాతనులు అందరూ , ఈ దేశాన్ని ప్రేమించే వారు అప్రమత్తంగా ఉండాలి. అలాంటి వారిని మనం నిలువరించాలి” అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. సనాతన సంస్థను నాశనం చేయాలనుకునే కొత్త కూటమి దేశంలో ఏర్పడిందని, సనాతన ధర్మాన్ని ఎవరూ నాశనం చేయలేకపోయారని ప్రధాని మోదీ చెప్పారు. దాన్ని ఎవరూ ఎప్పటికీ నాశనం చేయలేరని ఈ దురహంకార కూటమి తెలుసుకోవాలని హెచ్చరించారు. ఈ పార్టీలకు నాయకుడిని నిర్ణయించలేదని, నాయకత్వంపై గందరగోళం ఉందని, అయితే ముంబైలో జరిగిన సమావేశంలో కూటమి ఎలా పని చేస్తుందనే దానిపై వ్యూహం రూపొందించామని ప్రధాని చెప్పారు.

# టీఎస్ ఆర్టీసీ బిల్లుకు గవర్నర్ ఆమోదం

- మొదటి పేజి తరువాయి
ఎలాంటి సమస్యలు ఎదురుకాకూడదనే ఉద్దేశంతోనే బిల్లును నిశితంగా పరిశీలించినట్లు వివరించారు. న్యాయ సలహా కోరడంలో బిల్లుకు ఆమోదం తెలపడం కాస్త ఆలస్యమైందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ప్రవేశ పెట్టింది. అసెంబ్లీ ఆమోదం తర్వాత గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్ కు పంపగా.. బిల్లులోని పలు అంశాలపై గవర్నర్ తమిళిసై వివరణ కోరారు. ఉద్యోగుల పే స్కేల్ తో పాటు మొత్తం పది అంశాల్లో మరింత స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై ప్రభుత్వం పంపిన వివరణ పంపగా.. సంతృప్తి వ్యక్తం చేసిన గవర్నర్ తాజాగా బిల్లుపై సంతకం పెట్టారు.

## రైతులకు నష్ట పరిహారం ఇవ్వండి..

- మొదటి పేజి తరువాయి
డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కింద భూమిని కోల్పోయిన తాండూరు మండలం కుమ్మెర గ్రామ రైతు అల్లోజి మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు.. అల్లోజీ మృతదేహానికి నివాళులర్పించి ఆయన కుటుంబాన్ని డీకే అరుణ పరామర్శించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ.. ఎన్నికల్లో లబ్ధి కోసమే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తున్నారని ఆరోపించారు. రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా ప్రాజెక్టు పనులు మొదలు పెట్టడమేంటని ప్రశ్నించారు. ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం సీఎం కేసీఆర్ చేస్తున్నారని డీకే అరుణ అన్నారు. రీడిజైన్ పేరుతో ప్రాజెక్టు నిధులను కమిషన్ల రూపంలో కాజేస్తున్నారని డీకే అరుణ మండిపడ్డారు. తక్షణమే రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# చంద్రబాబును అరెస్ట్ చేయించింది బీజేపీనే..

- మొదటి పేజి తరువాయి
షోయబుల్లాఖాన్ చిత్ర పటానికి నారాయణ నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అండ దండలు లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేయడం ఏపీ సీఎం జగన్‌కు సాధ్యం కాదని చెప్పారు.టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తుందని పవన్ కళ్యాణ్ ప్రకటించారని, దీంతో వస్తే రండి లేకపోతే లేదని బీజేపీకి పవన్ కళ్యాణ్ చెప్పినట్టే కదా అని అభిప్రాయపడ్డారు. ఎంఐఎం పార్టీకి అన్ని పార్టీలు భయపడినట్టు బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా భయపడుతుందని విమర్శించారు. అందుకే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని, పోరాటంలో పాల్గొన్న పోరాట యోధులను గుర్తించడం లేదని మండిపడ్డారు. కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సాయుధ పోరాటంను అధికారికంగా చేసినట్లు తెలంగాణ ప్రభుత్వం కూడా రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు చేయాలని, తెలంగాణ ప్రెస్ అకాడమీకి షోయబుల్లాఖాన్ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రశ్నించే గొంతు నొక్కడం సరికాదు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతును నొక్కే ప్రయత్నం చేస్తుందని ఇలాంటి పరిణామాలు సరికాదని మర్పల్లి మండల బిజెపి అధ్యక్షులు మల్లేష్ యాదవ్ అన్నారు. ఉద్యోగాలు కల్పించాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని 24 గంటల ఉపవాస దీక్ష చేపట్టిన బిజెపి రాష్ట్ర శ్రీ గంగాపురం కిషన్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి దీక్ష భగ్నం చేసినందుకు నిరసనగా మండల కేంద్రంలోని బిజెపి మర్పల్లి మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విద్యను అందించడంలో విఫలమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేశ్వర్ రెడ్డి, బలరాం గౌడ్, శ్రీధర్ రెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మణ్, సుభాష్, సంతోష్, మధుకర్, జైపాల్, రఘుపతి, పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీకి పరిష్కారం

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని అండర్ గ్రౌండ్ నాళాలు శుభ్రపరిచేందుకు కృషి చేయాలని కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు అన్నారు.డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్, సాయి నగర్, 9 వ ఫెస్ ప్రాంతాలలో డ్రైనేజ్ సమస్య ఉందని స్థానికులు తెలపారు. వెంటనే ఆ ప్రాంతంలో పర్యటించి సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు లో ఎంతటి వర్షాన్ని అయిన తట్టుకునేలా భూగర్భ పైప్లైన్ నిర్మాణం చేస్తున్నామని, ముఖ్యమంత్రి కెసిఆర్..ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారి ఆధ్వర్యంలో కెపిహెచ్బి డివిజన్ ను ఆదర్శ నియోజక వర్గంగా తీర్చి దిద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సూపర్ వైజర్ వెంకటేష్, సాయి నగర్ అచ్యుత రామయ్య, బాబు, రేల్వే ప్రసాద్ ,దుర్గా ప్రసాద్, వై ఎస్ ప్రసాద్,ఎస్పీ నగర్ మూర్తి, కృష్ణం రాజు, రామరాజు, తదితరులు పాల్గొన్నారు

# సామాజిక చైతన్యానికి ప్రతీక కాళోజీ...

హైదరాబాద్, సెప్టెంబర్14,(శుభ తెలంగాణ)సామాజిక చైతన్యానికి, ఉద్యమానికి ప్రతీక కాళోజీ నారాయణరావు అని వక్తలు అభిప్రాయపడ్డారు. తెలుగు శాఖ, హెచ్ సియు ఆధ్వర్యంలో గురువారం నాడు కాళోజీ నారాయణరావు జయంతోత్సవాన్ని తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సెప్టెంబర్ 9 వతేదీన పుట్టిన కాళోజీ జయంతిని ఆరోజు తెలుగు శాఖ అధ్యాపకులు వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో వక్తలుగా పాల్గొనడం వల్ల జరుపుకోలేకపోయామని అందువల్ల నేడు జరుపుకుంటున్నామని శాఖాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రముఖ సాహితీ విమర్శకులు ఆచార్య పిల్లలమర్రి రాములు ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాషా చైతన్యాన్ని పెంపొందించడంలో కాళోజీ నారాయణరావు పాత్ర చిరస్మరణీయమైందని ఆచార్య పిల్లలమర్రి రాములు అన్నారు.చిన్ననాటి నుంచి కాళోజీ తిరుగుబాటు లక్షణాలు ఉన్నవారనీ, నిజామ్ కాలంలో తెలుగు భాష, తెలుగు వాళ్ళందరికోసం కాళోజీ పోరాడారని, దానిలో భాగంగానే విశాలాంధ్ర ఉద్యమాన్ని, హైదరాబాద్ రాజధానికావాలనడాన్నీ చూడాలన్నారు.తర్వాత తెలంగాణ,రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని 1969 ఉద్యమంలో ఎత్తి చూపించారని ఆచార్య పిల్లలమర్రి రాములు అన్నారు.కాళోజి భాషాప్రయోగాలను, వాటిలోని ఔచిత్యాన్ని సోదాహరణంగా వివరించారు. ఈ సమావేశానికి డా.భూక్యా తిరుపతి స్వాగతం పలుకగా, ఆచార్య డి.విజయలక్ష్మి వందన సమర్పణ చేశారు.ఈ సమావేశంలో ఆచార్య ఎం.గోనానాయక్, డా.భూక్యాతిరుపతి, డా.బాణాల భుజంగరెడ్డి, డా.డి.విజయకుమారి, డా.శంకర్ అనంత, డా.రాగ్యా నాయక్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రభుత్వం నిరుద్యోగులపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుంది

- మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు దూడల బిక్షం గౌడ్




**శుభ తెలంగాణ :**ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్రంలో అన్యాయం జరుగుతుందని బిజెపి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు దూడల బిక్షం గౌడ్ ఆరోపించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం జాతీయ రహదారిపై బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగులపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని కేంద్రమంత్రి, బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి చేపట్టిన నిరసన దీక్షను చెదరగొట్టారని ఆరోపించారు. కిషన్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని, అక్రమ అరెస్టును ఖండించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్, మండల అధ్యక్షుడు రిక్కల సుధాకర్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, బత్తుల జంగయ్య గౌడ్, ఉడుగు యాదయ్య గౌడ్, దిండు భాస్కర్, ఉబ్బు బిక్షపతి, పబ్బు వంశీ, ఎర్ర గణేష్, బండారు మహేందర్, బుద్ద సురేష్, రాదారపు సత్తయ్య, లగ్గోని పాండు, బాతరాజు లింగస్వామి, చింతపల్లి వినయ్ రెడ్డి, సందగళ్ళ కిరణ్, పబ్బతి శేఖర్, యాట సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.ర

## 16 సెప్టెంబరు 2023న భారత్ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ (భారత్ ఈఎంఎస్) దినోత్సవం

**శుభ తెలంగాణ :** సిపీఆర్ శిక్షణ %ం% ఆరోగ్య శిబిరాలను నిర్వహించే (%×జుహీూ%)ఐఈఎంఎ ఫౌండేషన్ మా సంరక్షణ భాగస్వామి సెంచరీ హాస్పిటల్‌తో కలిసి నిర్వహించబడుతుంది. 16 సెప్టెంబరు 2023న భారత్ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ (భారత్ ఈఎంఎస్) దినోత్సవం సందర్భంగా, వివిధ ఆసుపత్రులు/సంస్థల్లో అత్యవసర సంరక్షణ / ప్రథమ చికిత్స కోసం ఎమర్జెన్సీ ఫస్ట్ రెస్పాండర్స్ (ఈఎఫ్ఆర్)కి సంబంధించిన పరస్పర శిక్షణా కార్యక్రమాల కోసం సీపీఆర్ శిక్షణ క్యాలెండర్ ఏర్పాటు చేయబడుతుంది మరియు ఈ శిక్షణ ఉంటుంది. యువతకు, పోలీసు సిబ్బందికి, వాలంటీర్లకు, ప్రాణాలను రక్షించడానికి ఆసక్తి ఉన్న వారందరికీ ఉచితంగా ఇవ్వబడుతుంది. గుండెపోటు వచ్చిన వారికి సరైన సమయంలో సిపిఆర్ చేయడం ద్వారా వారు ప్రాణదాతలు అవుతారు, తద్వారా సిపిఆర్ అందుబాటులో లేకుండా ఎవరూ చనిపోరు, గోల్డెన్ అవర్‌లో అత్యవసర ప్రథమ చికిత్స పొందాలనే ఉద్దేశ్యంతో, తెలంగాణ మరియు ఆంధ్రాలో కనీసం వెయ్యి మందికి ప్రదేశ్ ఈ అకాడమీలో శిక్షణ పొందింది, వారికి వారి వాలంటీర్ సిస్టమ్ యొక్క ధృవీకరించబడిన రిజిస్ట్రేషన్ ఇవ్వబడింది. వారి కోర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌కు శిక్షణ ఇవ్వడానికి, సిద్ధం చేయడానికి ప్రణాళికలు తయారు చేయబడుతున్నాయి



%×జుహీూ% ఫౌండేషన్ తెలంగాణ హెడ్‌ఏశ్రీలతారాణి 7386610882

## అక్రమ అరెస్టులతో టిడిపి పార్టీ గెలుపును ఆపలేరు

- యచారం రవీందర్ గౌడ్



**శుభ తెలంగాణ :** మండల కేంద్రంలోని చంద్రబాబు అక్రమ అరెస్టుపై చింతపల్లి మండల టిడిపి అధ్యక్షులు యచారం రవీందర్ గౌడ్ ఖండిస్తున్నారు చంద్రబాబుకు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టు చేయడం అన్యాయం అని అన్నారు మాజీ ముఖ్యమంత్రి దర్యాప్తు చేసి ముందు ప్రశ్నించకుండా అరెస్టు చేయడం మంచిది కాదని గతంలో ఢిల్లీ ఉపముఖ్యమంత్రి అరెస్టు చేసే సమయంలో నోటీసులు ఇచ్చారని గుర్తు చేశారు టిడిపి అధినేత మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పై జగన్ ప్రభుత్వం కక్షగట్టి పెట్టిన స్కిల్ డెవలప్మెంట్ అక్రమ కేసులు ఆయన తరపున న్యాయవాదులు న్యాయం పోరాటం చేస్తున్నారు చంద్రబాబు భద్రత ఆరోగ్యం పై కుటుంబ సభ్యులు ఆయన తరపున న్యాయవాదులు తీవ్ర ఆందోళన చెందుతున్నా తరుణంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి ఇప్పటికే అటు ఏసీబీ కోర్టులో ఇటు హైకోర్టులో పలు పిటిషన్ దాఖలు చేసిన బాబు తరపున సీనియర్ లాయర్లు టిడిపి నేతలు జగన్ రెడ్డిని శాశ్వతంగా జైల్ లో ఉండే రోజు త్వరలోనే వస్తుందని హెచ్చరించారు

# కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేద్దాం

- భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్



**శుభ తెలంగాణ :**తెలంగాణ కాంగ్రెస్ కమిటీ నేతృత్వంలో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి సభకు అఖిల భారత కాంగ్రెస్ అగ్రనేత %ం% తెలంగాణ ప్రధాత. సోనియాగాంధీ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సంధర్భంగా...తెలంగాణ బిడ్డలుగా ఆ తల్లి రుణం తీర్చుకొనేందుకు....రా....కదిలిరా...కదంతొక్కు విజయగమ్యం తుక్కుగూడకై.. హైదరాబాద్ 17న జరగనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి. ఈ యొక్క భారీ బహిరంగ సభకు భువనగిరి నియోజకవర్గం నుండి భారీ ఎత్తున కదిలి రావాలని భువనగిరి నియోజకవర్గం ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ కార్యకర్తలను ఉద్దేశించి తెలియజేశారు.

# బీఆర్ఎస్,బీ జె పీ కాంగ్రెస్ పార్టీలను గ్రామాలల్లోకి రానియ్యకండి...

బీఎస్పీ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర కృష్ణ జాంభవ్...

**దేవరకొండ,సెప్టెంబర్ 14,(శుభ తెలంగాణ)**పల్లె పల్లెకు బీఎస్పీ ప్రగతి భవన్ కు ఆర్ఎస్పీ యాత్ర 3వ రోజు భాగంగా చింతపల్లి మండలం లో నెలవాలపల్లి, తీర్మాలపూర్, గ్రామాలల్లో పర్యటిస్తూన్న బీఎస్పీ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర కృష్ణ జాంభవ్ పర్యటిస్తూ స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుంటూ గ్రామ గ్రామానా పర్యటించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్,బీజేపీ కాంగ్రెస్ పార్టీలను గ్రామాలల్లోకి రానియ్యకండి అని పిలుపునిచ్చారు. ఆయా పార్టీలు తర తరలుగా మోసం చేయబట్టే ఈ రోజు మన ప్రజలకు ఈ పరిస్థితి ఉన్నదని కాబట్టి వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ గెలుపుకు అందరూ సహకరించాలని తెలిపారు. ఇప్పటి నుండే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.గ్రామాలల్లో అభివృద్ధి లేక, కనీస వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను స్థానిక ప్రజాప్రతినిధులు కనీసం వారిని పట్టించుకునే నాధుడే లేడు అని ఇప్పటికైనా ప్రజలు



మేల్కొని బీఆర్ఎస్,బీజేపీ కాంగ్రెస్ పార్టీలను గ్రామాలల్లోకి రానియ్యకండి అని పిలుపునిచ్చారు. నియోజకవర్గం అధ్యక్షులు రమేష్ నాయక్ మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రభుత్వాలు బహుజన సమాజాన్ని మోసం చేస్తున్నాయి, వారి మోసలా నుండి ప్రజలు మేల్కొని డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ని తెలంగాణ రాష్ట్ర నికి ముఖ్యమంత్రి చేస్తేనే మన బతుకులు మారుతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండలం అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ప్రకాష్ స్వేరో, నాయకులు మంగు నాయక్, అర్జున్, మధు తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి అక్రమ అరెస్టుపై కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం

**ఇబ్రహీంపట్నం,శుభ తెలంగాణ :**ఇందిరాపార్క్ వద్ద ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని బుధవారం 24 గంటల ఉపవాస దీక్ష చేపట్టిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ని అక్రమంగా అరెస్ట్ చేసి దీక్ష బగ్నం చేసినందుకు నిరసనగా యాచారం మండల కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వాట్లాడుతూ..నిరుద్యోగ యువతపై కేసీఆర్ ప్రభుత్వము 9 ఏండ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది నిరుద్యోగులపై నిర్లక్ష్యం కేసిఆర్ ప్రభుత్వాన్ని సాగనంపుతేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు .నిరుద్యోగుల సమస్యలపై అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి ఇంద్ర పార్క్ వద్ద బుధవారం ఉదయం 11 గంటల నుండి మరసటి రోజు 11 గంటల వరకు దీక్షను ప్రారంభించడం జరిగింది. పలువురు నేతలు మద్దతు తెలిపారు నిన్న సాయంత్రం 6 గంటలకు పోలీసులు చుట్టూ మట్టి ఒక పార్లమెంటు సభ్యుడు ఒక కేంద్ర మంత్రి అని కూడా చూడకుండా విచక్షణ రైతంగా పోలీసులు తోపులాటడం జరిగింది. బిజెపి నాయకులు కొంతమంది గాయాలయనే అందుగ్గాను నిరసన చేపట్టడం జరిగింది. కేసీఆర్ ప్రభుత్వానికి నూకలు దగ్గర పడినవి రేపు రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అన్ని వర్గాల మద్దతు కచ్చితంగా ఈ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, బీజేవైఎం మాజి జిల్లా ఉపాధ్యాక్షులు ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు విక్రమ్, బిజెపి సీనియర్ నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ కెసిఆర్ దిష్టిబొమ్మని దహనం

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగులూరు ఎక్స్ రోడ్ యందు భారతీయ జనతా పార్టీ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్, ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నిరసన దీక్షలో భాగంగా కెసిఆర్ దిష్టిబొమ్మను బిజెపి నాయకులు కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి దిష్టిబొమ్మను దహనం చేశారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొత్త అశోక్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆదిభట్ల మున్సిపాలిటీ బీజేపీ ఫ్లోర్ లీడర్ పొట్టి రాములు పాల్గొన్నారు. అనంతరం అశోక్ గౌడ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతపై కేసీఆర్ ప్రభుత్వము 9 ఏండ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది నిరుద్యోగులపై నిర్లక్ష్యం కేసిఆర్ ప్రభుత్వాన్ని సాగనంపుతేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు .నిరుద్యోగుల సమస్యలపై మా అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారు ఇంద్ర పార్క్ వద్ద బుధవారం ఉదయం 11 గంటల నుండి మరసటి రోజు 11 గంటల వరకు దీక్షను ప్రారంభించడం జరిగింది. పలువురు నేతలు మద్దతు తెలిపారు నిన్న సాయంత్రం 6 గంటలకు పోలీసులు చుట్టూ మట్టి ఒక పార్లమెంటు సభ్యుడు ఒక కేంద్ర మంత్రి అని కూడా చూడకుండా విచక్షణ రైతంగా పోలీసులు తోపులాటడం జరిగింది. బిజెపి నాయకులు కొంతమంది గాయాలయనే అందుగ్గాను గురువారం నిరసన చేపట్టడం జరిగింది కేసీఆర్ ప్రభుత్వానికి నూకలు దగ్గర పడినవి రేపు రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అన్ని వర్గాల మద్దతు కచ్చితంగా ఈ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని గంటపదంగా చెప్పడం జరిగింది. పొట్టి రాములు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం నీళ్లు నిధులు నియామపకాలు మీద ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలో లక్షలాదిమంది నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పడం జరిగింది. కెసిఆర్ కుటుంబానికి అవన్నీ దక్కాయి ఉద్యోగ ప్రకటనలు చేయడానికి తొమ్మిదేళ్లు పట్టింది నిరుద్యోగ భృతి ఇస్తానని కేసీఆర్ మాట తప్పడు దళిత బంధు ఇస్తానని మాట తప్పడు బీసీ బంధిస్తానని మాట తప్పాడు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మాట చెప్పాడు దళితులకు మూడు ఎకరాల పొలం ఇస్తానని మాట తప్పడు గిరిజనులకు మూడు ఎకల పొలం ఇస్తానని తప్పడు రాబోయే రోజుల్లో కెసిఆర్ ని గద్ద దింపడం ఖాయం తెలంగాణ ప్రభుత్వంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో రావడం ఖాయమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు నిట్టు శ్రీశైలం, రంగారెడ్డి జిల్లా మీడియా సెల్ కన్వీనర్ ఉడుతల అశోక్ గౌడ్, రంగారెడ్డి జిల్లా గీతా సెల్ కన్వీనర్ పండల లక్ష్మీపతి గౌడ్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గుడిదేవిని సతీష్ గౌడ్, శిగ ప్రభాకర్ గౌడ్, మనోహర్ లాల్, ఉపాధ్యక్షులు ఐలయ్య, గణేష్ గౌడ్, యాదయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, నోముల రాజు, బూత్ అధ్యక్షులు రామగళ్ళ నరసింహ, తేపర్ల రాజు, పట్నాల శ్రీనివాస్ గౌడ్, ఆదిభట్ల మున్సిపాలిటీ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రావుల మహేష్, కామ్ శెట్టి సంతోష్, చింతాకుల రాఘవేందర్, గోదాసు శ్రీకాంత్, శ్రీనాథ్, అనంతరాజు, ముకెర మౌనిష్, వినయ్ కిశోర్ అజయ్ గణేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నంద నాయక్ తండాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**శుభ తెలంగాణ :**గీసుకొండ మండలం నంద నాయక్ తండ లో బుధవారం సత్యవతి రాథోడ్. స్థానిక ఎమ్మెల్యే పర్యటించారు ఈ సందర్భంగా రూపాయలు రెండు కోట్లతో నూతనంగా నిర్మించబోయే బంజారా భవనం. రూపాయలు రెండు కోట్ల 40 లక్షలతో నంద నాయక్ తండా నుండి రంగాపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు. అధికారులు. బి ఆర్ ఎస్ నాయకులు. తదితరులు పాల్గొన్నారు

## 17న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం



**శుభ తెలంగాణ : హైదరాబాద్ సిటీ బ్యూరో:** ఈ నెల 17-09-2023న (ఆదివారం) తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవంను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హరీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కొంగరకలాన్ నందు ఉదయం 9:00 గంటలకు జాతీయ జెండాను ముఖ్య అతిథి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొనాలని కలెక్టర్ సూచించారు.- జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
15 సెప్టెంబర్ 2023
www.subhatelangana.in


# భూగర్భ డ్రైనేజి(యు జి డి) పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ

**శుభ తెలంగాణ :**చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్, సిటిజన్ కాలనీ,సురక్ష ఎనక్లేవ్, శంకర్ నగర్ కాలనీలలో రూ.87.00 ఎనభై ఏడు లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి(యు జి డి) పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి మరియు జలమండలి అధికారులు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మరియు మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్ కి ఒక కిలో మిటర్ (1%ఖఎ%) మేర చొప్పున భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులు మంజూరి అయినవి అని దానిలో భాగంగా ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు,అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేశారు. . ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, యు జి డి వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ప్రభుత్వ విప్ గాంధీ చెప్పడం



జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగాసంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకం లో మంత్రి కేటీఆర్ సహకారం తో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.

శంకుస్థాపన చేసిన కార్యక్రమాల వివరాలు :
మంజూరైన అభివృధి పనుల వివరాలు...
1.దీప్తి శ్రీ నగర్, సిటిజన్ కాలనీ,సురక్ష ఎనక్లేవ్, శంకర్ నగర్ కాలనీల లో రూ. 87.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే యు జి డి నిర్మాణ పనులు.

పైన పేర్కొన్న యు జి డి పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డి జి ఎం నాగప్రియ,మేనేజర్లు సుబ్రమణ్యం,పూర్ణేశ్వరి,మరియు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వార్డు మెంబర్లు,ఏరియా,కమిటి మెంబర్లు,బూత్ కమిటి మెంబర్లు,కాలనీ వాసులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పత్రాలు సరిగా లేని వాహనాలు సీజ్

**జగనాతండాలో ఆకస్మికంగా పోలీసుల కార్డెన్ చర్చ ..!**

**ప్రజలకు రక్షణ , భద్రత భావం కాల్పించడమే పోలీసు గార్ల , బయ్యారం సి ఐ బాబు రావు**



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. బయ్యారం పోలీస్ స్టేషను పరిధి లో, జాగ్నే తండలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సి ఐ బాబు రావు గారి ఆధ్వర్యంలో ఎస్ ఐ ఉపేందర్,వెంకన్న , పోలీస్ సిబ్బంది మొత్తం 20మందితో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించి ఇళ్లను సోదాలు నిర్వహించి గ్రామ ప్రజలతో సి ఐ గారు మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది.వాహన పత్రాలు సరిగా లేని 15 వాహనాలు సిజ్ చేశారు.350 లీటర్ల గుడుంబా బెల్లం పానకం ధ్వంశం చేయడం జరిగింది .ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ ,నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు రక్షణ, భద్రత భావం సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, నేరాల నియంత్రణ మరియు ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కార్డన్ చర్చ ద్వారా తెలుస్తుందని అన్నారు . ప్రజలకు పోలీసులు ఎప్పుడూ, ఏ సమయం లో అయిన అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించడం కోసమే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం లో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. వాహనాల సంబందించిన అని ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయం లో ఇన్సూరెన్స్ వర్తించదు, ఇన్సూరెన్స్ గడువు ముగియాక ముందే దానిని రెనివల్ చేపించుకోవాలని సూచించారు.మీ గ్రామం లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు.గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని మనకు తెలిసినటువంటి నెంబర్ నుంచి వచ్చిన మెసేజ్లను లింకును ఓపెన్ చేయొద్దు అని, అత్యాశకు పోయి లాటరీ వచ్చిందని, లోన్ వచ్చిందని వచ్చిన, ఏదైనా గిఫ్ట్ లు వచ్చాయని ఫోన్ కాల్స్ వచ్చిన మెసేజ్ లు వచ్చినా వెంటనే వాటికి సమాధానమిస్తూ ఓటిపి లను పిన్ నెంబర్ లను చెప్పకూడదు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన ట్లయితే వెంటనే 1930 లేదా డయాల్ 100 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆధ్వర్యంలో ఎస్ ఐ ఉపేందర్,వెంకన్న , పోలీస్ సిబ్బంది మొత్తం 20మందితో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించి ఇళ్లను సోదాలు నిర్వహించారు

# అసెంబ్లీ ఎన్నికలపై సైబరాబాద్ సీపీ కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు

**శుభ తెలంగాణ :**రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహకంగా ఈరోజు అంటే 14.09.2023న సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రెవెన్యూ, పోలీస్ శాఖలతో పాటు కలెక్టర్లు రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలు, సీపీ రాచకొండతో కీలక సమన్వయ సమావేశం నిర్వహించారు.



సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ స్టీఫెన్ రవీంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో అసెంబ్లీ ఎన్నికలను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీసు మరియు సివిల్ అడ్మినిస్ట్రేషన్ కసరత్తులను అమలు చేయాలని భారత ఎన్నికల సంఘం సూచనలు తప్పనిసరి చేసింది. శ్రీ డిఎస్ చౌహాన్, ఐపిఎస్., పోలీస్ కమీషనర్, రాచకొండ, శ్రీ అవినాష్ మొహంతి, ఐపిఎస్., అడిషనల్ సిపి, సైబరాబాద్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ శ్రీ డి. అమోయ్ కుమార్, ఐఎఎస్., రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. హరీష్, ఐఎఎస్., తదితరులు జిల్లా రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సైబరాబాద్ సీపీ శ్రీ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్., సంభావ్య సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి వాటిని సత్వరమే పరిష్కరించేందుకు అన్ని విభాగాల మధ్య సహకార ప్రయత్నాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్, ఐపీఎస్., అధికారులందరూ ఎన్నికల ప్రవర్తనా నియమాలు మరియు విధులపై లోతైన అవగాహన కలిగి ఉండవలసిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

ఈ సమావేశంలో రెండు జిల్లాల కలెక్టర్లు, సీపీలు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు అనుసరించాల్సిన చర్యలపై చర్చించి సూచనలు చేశారు.

పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల సౌకర్యాలు, లభ్యతలపై చర్చ జరిగింది. సైబరాబాద్ పరిధిలోని రంగారెడ్డి మరియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలోకి వచ్చే అసెంబ్లీ సెగ్మెంట్‌లకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ స్టోరేజ్ రూమ్‌లు, డిస్ట్రిబ్యూషన్ %డ% రిసెప్షన్ సెంటర్‌లు మరియు కౌంటింగ్ సెంటర్‌ల గురించి కూడా.

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శాంతియుత వాతావరణం ఎలా ఉండాలనే దానిపై పోలీసులు, రెవెన్యూ సిబ్బందికి క్షుణ్ణంగా వివరించారు. పోలింగ్ స్టేషన్లు మరియు పోలింగ్ స్థానాలపై ప్రదర్శనను అందించారు.

మేడ్చల్ జిల్లా కలెక్టర్ శ్రీ డి అమోయ్ కుమార్ ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు కట్టుబడి ఉంటామని నిబద్ధత వ్యక్తం చేశారు.

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్ హరీష్, సహకార భావాలను ప్రతిధ్వనిస్తూ, అసెంబ్లీ ఎన్నికలను చిత్తశుద్ధితో మరియు ప్రశాంతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో శంషాబాద్ డీసీపీ శ్రీ కె. నారాయణరెడ్డి, ఐపీఎస్., డీసీపీ రాజేంద్రనగర్, డీసీపీ బాలానగర్ శ్రీ శ్రీనివాసరావు, ఐపీఎస్., శ్రీ జె జగదీశ్వర్ రెడ్డి, డీసీపీ మాదాపూర్ శ్రీ జి. సందీప్, డీసీపీ ఎస్.బి, సైబరాబాద్ శ్రీ అశోక్ కుమార్, డీసీపీ. ఎల్బి నగర్ బి. సాయి శ్రీ. ఈ సమావేశానికి అనుబంధ డీసీపీలు, పోలీస్ నోడల్ అధికారులు/ఏసీపీలు, సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, రెండు కమిషనరేట్‌లలోని ఏసీపీలు, ఎస్బీలు, ఎన్నికల సెల్ సిబ్బంది హాజరయ్యారు.

# విద్యుత్ సమస్యకు పరిష్కారం

- 9వ వార్డులో 25హెచ్పీ ట్రాన్స్ఫర్ ప్రారంభం
- బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి
- వార్డ్ మెంబర్ తెలగమళ్ళ అనిత రవీందర్
- కాలనీ దశలవారీగా అభివృద్ధి చేస్తాం

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో 9వ వార్డులో గత కొంతకాలంగా లో వోల్టేజితో కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ విషయాన్ని 9వ వార్డు తెలగమల్ల అనిత రవీందర్ విద్యుత్ సమస్యను గ్రామ సర్పంచ్ కంబలపల్లి ఉదయశ్రీ దృష్టికి తీసుకువెళ్లరు. దీంతో వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ విద్యుత్ అధికారులతో మాట్లాడి సుమారు 2.50లక్షల రూపాయలతో 25హెచ్పీ ట్రాన్స్ఫర్ అ వార్డులో ఏర్పాటు చేశారు.గురువారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీ ఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. కాలనీ విద్యుత్ సమస్య పరిష్కరించిన గ్రామ సర్పంచ్ ,విద్యుత్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు వార్డ్ మెంబర్ తెలియజేశారు. అలాగే కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న తనకు తెలియజేయాలని అన్నారు .కాలనీని దశలవారీగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు గ్రామ కారోబార్ మహేందర్,శాంతయ్య, రవీందర్,అలెగ్జాండర్, రాజేందర్, రాజ్ కుమార్,రమేష్,మహేష్,ప్రశాంత్, విద్యుత్ శాఖ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## నీట్ ద్వారా మెడికల్ సీటు సాధించిన నిరుపేద విధ్యార్థినికి జెర్కొని రాజు చేయూత...



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన నిత్యం కూలీపనులు చేసే పిడుగు సత్యనారాయణ కూతురు పిడుగు సింధుకు దేశ వ్యాప్తంగా నిర్వహించిన మెడికల్ ( యం.బి.బి.యస్.) పోటీ పరీక్ష నీట్ లో, ఆరుట్ల గ్రామానికి చెందిన సింధు అనే బీద విధ్యార్థినికి మెడికల్ సీటు కేటాయించ బడింది. దిన కూలీ పని చేస్తున్న పిడుగు సత్యనారాయణకు ఫీజులు భరించే స్తోమత లేక పోవడంతో జెర్కొని రాజు కాలేజీ ఫీజు కొరకు 25000/-రూపాయలు సింధుకు అందజేశారు. జెర్కొని రాజు మాట్లాడుతూ, సింధు ఏప్రిల్ 2021 సం.లో ఆరుట్ల జి. ప. ఉ. పాఠశాల లో పదవ తరగతి పరీక్షలో క్లాస్ టాపర్ గా నిలిచిందనీ, నీట్ పోటీ పరీక్షలో మెడికల్ సీటు పొందడం అభినంద నీయమని, ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులు సింధు ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. మండలంలోని ప్రతిభ గల నిరుపేద విధ్యార్థులకు యంకెఆర్ ఫౌండేషన్ ప్రతి యేటా ప్రోత్సాహకాలు అందిస్తున్నదనీ వారు అన్నారు. కార్య క్రమంలో వీరేష్,మహేష్ చారి,కరుణాకర్, సురేష్, జెలెందర్, త్రిలోక్, శివప్రసాద్ జెపాల్, కోషోర్,మహేష్, మనీకుమార్, సాయి, అభి,పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యం -ఎమ్మెల్యే మంచి రెడ్డి



**ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ :**అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో తెలంగాణ అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కర్ణంగూడ, చర్లపటేల్ గూడ, తుర్కగూడ గ్రామాల్లో రూ.1.15 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం కేసిఆర్ నేతృత్వంలో మంత్రి కేటీఆర్ ఆలోచనలతో తెలంగాణ రాష్ట్రం బ్రహ్మాండంగా అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. అన్ని వర్గాలను అందుకుంటున్న ఏకైక ప్రభుత్వం కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటుతో ఈ ప్రాంత యువతకు ఉద్యోగ, అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఎంపీపీ క్రుపేష్, జెడ్పీటీసీ భూపతిగల్ల మహిపాల్, వైస్ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, మాజీ చైర్మన్ భరత్ కుమార్, సర్పంచులు వంగేటి కవిత తిరుమల్ రెడ్డి, గీత రాంరెడ్డి, కత్తుల పవిత్ర కుమార్, ఎంపీటీసీలు ఆంజనేయులు, భరత్ రెడ్డి, ఉప సర్పంచులు పి.నరేందర్, మునీర్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు జెర్కొని రాజు, మాజీ సర్పంచ్ కాలే గణేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# 9వ రోజు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**శుభ తెలంగాణ :**నిరుపేదలకు ు-నిస్వార్థంతో సేవ చేయడం ఆ భగవంతుడు మాకు కల్పించిన వరం మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్.

నియోజకవర్గాల ప్రజలకి ఏ కష్టం వచ్చినా ఏ నష్టం వచ్చినా ఈ బిక్షపతి యాదవ్ ఉన్నాడని మర్చిపోవద్దు ఈరోజు ఆల్విన్ కాలనీ డివిజన్ శ్రీ తులసి నగర్ ,లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు శిబిరాన్ని ట్రస్టు చైర్మన్ బిక్షపతి యాదవ్ ప్రారంభించారు.ఎల్లమ్మ బండ పరిసర ప్రాంతాలలో నివసించే ప్రజలు కాయ, కష్టం చేసుకుంటూ జీవనోపాధి పొందుతూ వారికి వచ్చిన ఆదాయంలో కుటుంబాన్ని పోసుకుంటూ అనుకోకుండా పెద్ద రోగం వస్తే ఆదుకోవడానికి ఈ ప్రభుత్వాలు సిద్ధంగా లేవు కానీ సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఈ పేద ప్రజల కోసం సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నాము మీకు ఏ కష్టం వచ్చినా , ఏ నష్టం వచ్చినా, ఆదుకోవడానికి ఈ బిక్షపతి యాదవ్ ఉన్నాడని మర్చిపోవద్దని తెలియజేస్తూ అధికారం ఉన్నా లేకున్నా పేదల పక్షాన నిలబడమే ఆ ప్రయత్నం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, సురభి రవీందర్రావు, రామరాజు, నరసింహ చారి, కుమార్ యాదవ్, కమలాకర్ రెడ్డి, యాదవ రెడ్డి, ఎత్తరి రమేష్, సందీప్ గౌడ్, కృష్ణ గౌడ్, రవీందర్ రెడ్డి ,రామ్ రెడ్డి, నర్సింగ్ రావు ,భాస్కర్ రెడ్డి, రాహుల్, శ్రీనివాస్, రాజు ,స్వప్న, మనిషా ,సైదమ్మ, మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ,బంగారు మైసమ్మ,పాపమ్మ బోనాలు



**వలిగొండ శుభ తెలంగాణ :**వలిగొండ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీ మాదిగ కుల దేవతలు శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ,బంగారు మైసమ్మ,పాపమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.బోనాల పండుగ కార్యక్రమంలో వలిగొండ పట్టణ ఆడపడుచులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు శివసత్తుల, నృత్యాలతో చెప్పులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలేపాక బిక్షపతి,శంకర్, సత్యనారాయణ పోలేపాక లచ్చయ్య పోలపాక మత్స్యగిరి శ్రీశైలం ఎల్లంకి రాజు పాండు బూడిది నరసింహ బండారి కృష్ణ రాములు,నరసింహ,రాజు,మత్స్యగిరి జనగం నాగేందర్,దశరథ, సూరారం మధు, లింగస్వామి గ్రామపంచాయతీ రాజు శ్రీను విక్రమ్,భాను,మాదిగ కులస్తులు డప్పు కళాకారులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ అధ్యాపకులకు ఘనంగా సన్మానం..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్(టీ.జీ.సీ.టి.ఏ) ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో ఉత్తమఅధ్యాపక పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఇటీవల ఉత్తమ అధ్యాపక పురస్కారాలు పొందిన వారిని సంఘ రాష్ట్ర బాధ్యులు అధ్యక్షులు డాక్టర్ సంగీ రమేష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బ్రిజేష్, చైర్మన్ డాక్టర్ విజయ్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ సెక్రెటరీ డాక్టర్ చింతల రాకేశ్ భవాని, అసోసియేట్ సెక్రటరీ శ్రీనివాస్ లు ఘనంగా సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.జ్యోత్స్న ప్రభ ముఖ్య అతిధిగా విచ్చేశారు. కార్యక్రమ సమన్వయకర్తగా కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్, సంఘ రాష్ట్ర బాధ్యులు ఉస్మానియా యూనివర్సిటీ సెక్రెటరీ డాక్టర్ చింతల రాకేశ్ భవాని వ్యవహరించారు. డా శశిధర్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్ రెడ్డి, సంఘ జిల్లా బాధ్యులు అమరేందర్ రెడ్డి,డా. ధన్ రాజ్, కళాశాల బాధ్యులు డా.బీ. రవీందర్, డా. జాహెదా బేగం, డా.జీ. శశిధర్, ప్రాథమిక సభ్యులు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సిర్గాపూర్ లో ఘనంగా పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**సిర్గాపూర్, శుభ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ అవారణలో పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసారు.వారు మాట్లాడుతూ మీ భవిష్యత్తు మరింత శోభాయమానంగా, ఉన్నతంగా, మీరు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, సమున్నతంగా, సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ హార్దిక జన్మదిన శుభాకాంక్షలు మీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాము అని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో గ్రామ అధ్యక్షుడు జలీల్, మాజీ సర్పంచ్ చీమల్పాడ్ సల్మాన్, ఎస్ సి సెల్ అధ్యక్షుడు కృష్ణ, ఎంపీ లక్ష్మయ్య, ముబారక్ పూర్ వార్డ్ మెంబెర్ హన్మాండ్లు, ఎల్లమ్మయ్య,రాములు,సాయిలు, రాజు, సంజీవ రెడ్డి, జగన్నాథ్, సిద్దారం, అతల్లాహ్, బాగవాన్ వాసీమ్,గణేష్ జాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**కెవిపిఎస్ చేపట్టిన రిలే నిరాహార దీక్ష ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమానంగా అందాలని దళిత బంధు, బీసీ బందు పథకాలతో ప్రజలందరికీ సమన్యాయం జరగాలని చేపట్టిన ఈ రిలే నిరాహార దీక్షకు మండల కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలలో కీలకమైన పందిళ్లు/ మండపాలు ఏర్పాటు కోసం పోలీస్ స్టేషన్లో తప్పనిసరి తెలియజేయాలి

- వినాయక చవితి పండుగ శాంతియుతంగా జరుపుకోవాలి
- నిమజ్జనం వరకు నిర్వాహకులదే బాధ్యత
- మండపాలల్లో ఎలక్ట్రిక్ హీటర్లు, ఎలక్ట్రిక్ స్టౌవ్ లు, బాణాసంచాలను వాడరాదు
- పోలీసుల సలహాలు, సూచనలు తప్పక పాటించాలి
- చౌటుప్పల్ ఏసీపీ వై. మొగిలయ్య



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :** వినాయక చవితి వచ్చేస్తుంది. ఇక మండపాల సందడి మొదలుకానుంది. చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు ఘనంగా జరుపుకుంటారు. కోలాటాలు, భజనలతో 10 రోజులు పల్లెలు పట్టణాలలో పండగ వాతావరణం నెలకొంటుంది. వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహ ప్రతిష్ట పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి చౌటుప్పల్ పోలీసులు తెలిపిన లింకులో నమోదు చేసుకుని ఒక సెట్ జిరాక్స్ ను సంబంధిత పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని దీనివలన మండపాల దగ్గర పోలీసు వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సరైన భద్రత ఏర్పాట్లను చేయడానికి అవకాశం ఉంటుందని చౌటుప్పల్ ఏసీపీ మొగిలయ్య తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలు దృష్టిలో ఉంచుకొని గణేష్ ఉత్సవ కమిటీల వారు, మండపాలు ఏర్పాటు చేసేవారు పాటించవలసిన నియమ నిబంధనలు, తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, సలహాలు, సూచనలను ఆయన అందజేశారు. వినాయక విగ్రహాన్ని మండపాల్లో ప్రతిష్టించాలి అనుకునేవారు పోలీసు వారు సూచించిన వెబ్ సైట్( police portal.tspolicegov.in/index ) లో అప్లై చేసుకోవాలని సూచించారు. విగ్రహ ప్రతిష్ట నుండి మొదలుకొని నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్స్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. పోలీసు వారు సూచించిన నియమాలను ఎవరైనా అతిక్రమిస్తే కమిటీ మెంబర్లు, నిర్వాహకులు, సంబంధిత వ్యక్తులపై పోలీసు వారు తీసుకునే చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారన్న విషయాన్ని గమనించాలన్నారు. మండపాలు ఏర్పాటు చేసేవారు పాటించవలసిన సలహాలు, సూచనలు తెలియజేశారు.

- పంచాయతీ, మున్సిపాలిటీ, నగరపాలక సంస్థ లేదా ప్రైవేట్ స్థలాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత స్థల యజమాని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.
- వీటితోపాటు ఫైర్, విద్యుత్ శాఖలకు తెలియజేయాలి. ఆయా విభాగాలు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా పందిళ్లు, మండపాలు వద్ద ముందస్తుగా ఇసుక మరియు నీళ్లను నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి.
- పందిళ్లు, మండపాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రకాశవంతమైన లైట్లు, విద్యుత్ వైర్ల వినియోగంలో తగు జాగ్రత్తలు వహించాలి. ఎలక్ట్రిక్ షాట్ సర్క్యూట్ జరగకుండా వైరింగ్ లను నిపుణులచే జాగ్రత్తగా చేయించుకోవాలి.
- గణేష్ ప్రతిమల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం వినాయక విగ్రహా నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలపడంతోపాటు, ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే తక్షణమే స్థానిక పోలీసులకు తెలపాలి.
- పందిళ్లు, మండపాల వద్ద శబ్ద కాలుష్య క్రమబద్ధీకరణ మరియు నిబంధనల -2000 యాక్ట్ ప్రకారం లౌడ్ స్పీకర్లను భక్తులకు, ప్రజలకు ఆటంకం కలిగించకుండా తక్కువ శబ్దంతో వాడాలి .ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే లౌడ్ స్పీకర్లను వాడాలి, తర్వాత శబ్ద కాలుష్యం కలిగించే విధంగా లౌడ్ స్పీకర్లు పెట్టి రాత్రివేళ ప్రజల విశ్రాంతికి భంగం కలిగించరాదు. వివాదాస్పద స్థలాలలో మండపాలు ఏర్పాటు చేసుకోరాదు.
- రాత్రివేళల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు తప్పక ఒకరు లేదా ఇద్దరు కాపలా ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలి. రాత్రి సమయంలో పందిళ్ళు, మండపాలలో విలువైన వస్తువులను ఉంచరాదు.
- వినాయక పందిళ్ల మండపాలు గాని వినాయక విగ్రహం పెట్టే ప్రదేశం గాని ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా రోడ్డుపైన ఉండరాదు. రోడ్డుపై అంబులెన్స్ వెళ్లే విధంగా చూసుకోవాలి.
- బ్యానర్లు ఫ్లెక్సీలను రోడ్డుపైన అడ్డదిడ్డంగా కట్టి రాకపోకలకు అంతరాయం కలిగించరాదు. వినాయక చవితి ఉత్సవాల సమయంలో బాణ సంచాలను ఉపయోగించరాదు.
- ఊరేగింపు సమయంలో పోలీసు వారికి తెలియజేయాలి . ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా వేషధారణలు వేయరాదు. ఎక్కువ శబ్దం వచ్చే డీ.జే తదితర శబ్ద కాలుష్యలకు అనుమతి లేదు.
- వినాయక ఉత్సవ కమిటీ మెంబర్లు నిమజ్జనానికి ఉపయోగించే వాహనం యొక్క స్థితిని గమనించి మంచి కండిషన్లో ఉండే బండిని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి అనుభవం కలిగిన డ్రైవర్లను ఉపయోగించాలి.
- పందిళ్ళ వద్ద ఊరేగింపు సమయంలో అనుచిత ప్రదర్శనలు, అసభ్యనాట్య ప్రదర్శనలు జరగకుండా అలాగే మద్యం సేవించిన వారు లేకుండా చూసుకోవాలి. వారి వల్ల భక్తులకు ఆటంకం కలగకుండా అల్లర్లు జరగకుండా ఉండేవిధంగా ఉత్సవ కమిటీలు నిర్వాహకులు తగు బాధ్యత వహించాలి. శాంతియుత వాతావరణంలో పూజలు నిర్వహించుకోవాలి.
- నిమజ్జనం ఊరేగింపునకు అనుమతించిన సమయం, నిమజ్జనంకు కేటాయించిన ప్రదేశం, ఊరేగింపునకు కేటాయించిన మార్గములలో నిబంధనలను కచ్చితంగా పాటించాలి.
- ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా రద్దీని నివారించేందుకు, భద్రత కొరకు తగినంతమందిని కమిటీ సభ్యులను ఉత్సవ నిర్వహకులు ఏర్పాటు చేసుకోవాలి.
- వినాయక విగ్రహం ఏర్పాటు దగ్గర నుండి నిమజ్జనం వరకు జరిగే పూజలు వేడుకల సందర్భంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణం లో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలి.
- ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలి.
- ఆ ప్రదేశాలలో కరెంట్ సౌకర్యంతోపాటు, మంటలను ఆర్పే వస్తువులను కూడా సిద్ధం చేసుకోవాలన్నారు. రెవెన్యూ ,పంచాయతీ, మున్సిపాలిటీ విభాగాలతో సమన్వయం చేసుకొని ఎలాంటి ఇబ్బంది కలగకుండా వేడుకలను ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ముగించుకోవాలని నిర్వాహకులకు భక్తులకు చౌటుప్పల్ ఏసీపీ మొగిలయ్య తెలుపుతూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సోనియమ్మకు స్వాగతం పలకడం ప్రతి ఒక్కరి బాధ్యత

- వీహెచ్ హనుమంతరావు.
- భారీ జన సమీకరణ చేస్తామన్న బీర్ల ఐలయ్య



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విహెచ్ హనుమంతరావు మీడియా సమావేశం నిర్వహించారు.ఈనెల 17వ తేదీన జరగబోయే కాంగ్రెస్ విజయభేరి సభకు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విహెచ్ హనుమంతరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసాలను వివరించారు.తెలంగాణ కోసం యావత్ సకల జనుల పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలు చూసి చలించి తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అన్నారు.అందుకే ఆ మహానాయకురాలికి స్వాగతం పలకడం ప్రతి ఒక్కరి బాధ్యత. విజయ భేరి సభను విజయవంతం చేసేందుకు పార్టీ నేతలతో జిల్లా కాంగ్రెస్ నేతలు సమన్వయం చేసుకోవాలన్నారు. సోనియా గాంధీ సెప్టెంబర్ 17వతేదీన మీటింగ్ లో "5 గ్యారెంటీ స్కీమ్""పథకాన్ని ప్రకటిస్తారన్నారు.18న క్యాడర్ అంతా రాష్ట్రంలోని గడప గడపకు వెళ్లి ఈ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో అవినీతికి కేరాఫ్ గా మారిన కేసీఆర్ ను ఓడించి తీరాలన్నారు.తరుచూ తెలంగాణ తెచ్చిన అని చెప్పుకుంటూ కేసీఆర్ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు.ఇచ్చిన మన కాంగ్రెస్ సత్తా ఏందో చూపించాలని తెలిపారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గం లోని గ్రామ, గ్రామానికి వెళ్లి ప్రజల కష్టాలు తీర్చేందుకు కృషి చేద్దామని విహెచ్ హనుమంతరావు అన్నారు.ఈ మీడియా సమావేశంలో ఆలేరు నియోజకవర్గం సభ జనసమికరణ ఇంచార్జ్ పసుపుల ప్రభాకర్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య,టిపిసిసి సెక్రటరీ జనగామ ఉపేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,ఈరసారపు గిరి గౌడ్,ఎంపీపీలు చీర శ్రీశైలం,తండా మంగమ్మ శ్రీశైలంలో,కౌన్సిలర్లు ముఖర్ల మల్లేష్,మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్,యాసా లక్ష్మరెడ్డి,ఎంపిటిసిలు శ్రీనివాస్ యాదవ్,మోహన్ బాబు,రాంరెడ్డి,సర్పంచ్ జన్నాయికోడే నాగేష్,యాదగిరిగుట్ట సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు భరత్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు బంధరపు బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ భాషా దినోత్సవం



**శుభ తెలంగాణ :**జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా గురువారం కొత్తగూడెంలోని మహాత్మ జ్యోతి బాపులే ఉన్నత పాఠశాలలో హిందీ దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ స్వప్న మాట్లాడుతూ 1949లో సెప్టెంబర్ 14న రాజ్యాంగ పరిషత్ లో హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించినట్లు విద్యార్థులకు తెలిపారు. అప్పటినుండి హిందీ దివాస్ వేడుకలు నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. ప్రపంచంలోనే ఎక్కువగా మాట్లాడే భాషలలో హిందీ భాష రెండవదని అన్నారు .ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో ఏర్పాటుచేసిన హిందీ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ముఖ్యంగా వృక్షాలను రక్షించాలని తెలుపుతూ చేసిన నాటకం పలువురి విద్యార్థులను ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, హిందీ ప్రాజెక్టులు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హిందీ ఉపాధ్యాయులు మహమ్మద్ ఇలియాస్, సందీప్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయంఅందించిన ఎంపీ కోమటిరెడ్డి

- ఇది ముమ్మాటికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే
- ప్రభుత్వం వారి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నాగారం గ్రామంలో నిన్న వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన ఉన్న సందర్భంలో బండ అంజయ్య,జంగమ్మ రైతు దంపతులు విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు వారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు ఆకుటుంబానికి 1,00,000/- (లక్ష రూపాయలు) ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ శాఖ డిపార్ట్మెంట్ పై ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీరియస్ అయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి భువనగిరి నియోజకవర్గం ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ మరియు వలిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, యుగంధర్ రెడ్డి,పబ్బు శీను. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ అంతిమయాత్రలో పాల్గొన్నారు

# ఉమ్మడి మాజీ జెడ్పి చైర్మన్ బాలయ్యకు ఎమ్మెల్యే టికెట్...?

- ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నాడు చేశాను
- నాడు కొందరు నేతలు మాపై పెత్తనం చలాంచి అభివృద్ధినీ అడ్డుకున్నారు
- సింగూర్ జలాల కోసం ప్రతి మండలంలో మీటింగ్లు ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నాము
- అందోల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలి
- అందోల్ నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి మేం వేసిన రోడ్లే ఉన్నాయి
- అందోల్ నియోజకవర్గం నుండి బిజెపి పార్టీ అభ్యర్థిగా నేను బరిలో ఉంటున్నాను
- ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బాలయ్య



**శుభ తెలంగాణ :** ఉమ్మడి మెదక్ జిల్లా జడ్పీ చైర్మన్ గా బాలయ్య 2006 నుండి 2011 వరకు వైయస్ రాజశేఖర్ రెడ్డి కే రోశయ్య నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి వీరు ముఖ్యమంత్రిగా ఉన్న ఐదు సంవత్సరాలు ఉమ్మడి మెదక్ జిల్లా జడ్పీ చైర్మన్ గా కొనసాగారు ఉమ్మడి మెదక్ జిల్లాలో 46 మంది జడ్పిటిసిలు 46 మంది ఎంపీపీలు కొనసాగారు ఈ 46 మందిలో ఒకరు జెడ్పిటిసిగా బాబు మోహన్ చిన్న శంకరంపేట నుండి ప్రాతినిధ్యం నిర్వహించారు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నాకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి వచ్చిందని అన్నారు ఆ తర్వాత ఏ పదవి లేకపోయినా కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యక్రమంలో పాల్గొన్నామని బాలయ్య అన్నారు పదవులే ముఖ్యం కాదు అభివృద్ధి కోసం రాజకీయాలలో చురుగ్గా పాల్గొంటున్నానని అన్నారు గత సంవత్సరంలో బిజెపి పార్టీలో చేరిన బాలయ్య ఆందోల్ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెట్టి స్థానిక నివాదంతో అందోల్ నియోజకవర్గంలోని ప్రతి మండలం ప్రతి గ్రామంలో పర్యటిస్తున్న అని అన్నారు రాజకీయ అనుభవంతోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయొచ్చని ప్రజలందరూ మమ్మల్ని ఆహ్వానిస్తున్నారని బాలయ్య అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు కొంతమంది మాపైన మేధావులు పెత్తనం చెలాయించారని అన్నారు అభివృద్ధికి అడ్డుకొని మమ్మల్ని ఆందోల్ నియోజకవర్గం పై ఎక్కువ ప్రజలలో ఉండనివ్వలేరని అన్నారు ఆందోల్ నియోజకవర్గం లోని అన్ని మండలాలలో ఇప్పటివరకు మేము ప్రతి కార్యక్రమాలలో పాల్గొని సింగూర్ జలాలను అందోల్ నియోజకవర్గం పాదయాత్ర చేశాము అని అన్నారు రేగోట్ మండలంలోని బ్రహ్మంగారి గుడి దగ్గర కార్యకర్తల మీటింగ్ పెట్టి సింగూర్ జలాల కోసం బ్రహ్మాండంగా మాట్లాడినము వాట్పల్ మండలంలో కార్యకర్తల సమావేశంలో సింగూర్ జలాల కోసం మాట్లాడం అల్లాదుర్గంలో సింగూర్ జలాల కోసం మాట్లాడం ప్రతి మీటింగ్లలో సింగూరు నీళ్లు ఆందోల్ నియోజకవర్గం అభివృద్ధి కొరకై ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో పురువురా తిరిగి ఉన్నత స్థాయి మీటింగులు పెట్టి ప్రజలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో గ్రామాల అభివృద్ధి మండలాల అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ప్రజల ముందుకు వచ్చామని మాజీ జడ్పీ చైర్మన్ బాలయ్య గారు అన్నారు అందోల్ నియోజకవర్గం లోని యువత, యూత్, యువజన సంఘాల నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అందరితోపాటు నేను కలిసి పని చేస్తానని అన్నారు

# ఎల్బీనగర్ అసెంబ్లీ వర్కింగ్ జర్నలిస్ట్ కమిటి అధ్యక్షులుగా రుద్రాల శ్రీరాములు..



**శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర రాచకొండ వర్కంగ్ జర్నలిస్టుల జేఏసీ ఎల్బీనగర్ నియోజకవర్గ కమిటీ అధ్యక్షులుగా రుద్రాల శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎల్బీనగర్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో జేఏసీ సభ్యులు ఎల్బీనగర్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రుద్రాల శ్రీరాములు మాట్లాడుతూ.. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతానని తెలిపారు. తనపై నమ్మకంతో తనను ఎల్బీనగర్ నియోజకవర్గ వర్కంగ్ జర్నలిస్టుల కమిటీ అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి జేఏసీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడించారు. అనంతరం ఎల్బీనగర్ వర్కంగ్ జర్నలిస్టుల కమిటీ ముఖ్యసలహాదారులుగా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎం. యాదగిరి, తలారి గణేష్, ప్రధాన కార్యదర్శిగా భూచక్రంగౌడ్, సహాయ కార్యదర్శులుగా కాంతయ్య, పీఆర్కే రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు రాచకొండ వర్కంగ్ జర్నలిస్టుల జేఏసీ చైర్మన్ వీ.ఎన్ రాజు, చీఫ్ అడ్వజర్ చామకూర రాజులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఇబ్రాహీంపట్నం అసెంబ్లీ వర్కింగ్ జర్నలిస్ట్ కమిటి

**అధ్యక్షులుగా కడిగాల్ల శ్రీనివాస్**

**శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర రాచకొండ వర్కంగ్ జర్నలిస్టుల జేఏసీ ఇబ్రాహీంపట్నం నియోజకవర్గ కమిటీ అధ్యక్షులుగా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాచకొండ జేఏసీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో జేఏసీ సభ్యులు ఇబ్రాహీంపట్నం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీనివాస మాట్లాడుతూ.. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతానని తెలిపారు. తనపై నమ్మకంతో తనను ఇబ్రాహీంపట్నం నియోజకవర్గ వర్కంగ్ జర్నలిస్టుల కమిటీ అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి జేఏసీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడించారు. అనంతరం ఎల్బీనగర్ వర్కంగ్ జర్నలిస్టుల కమిటీ ముఖ్య సలహాదారులుగా కడారు అంజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా సైదులు, మెంగాని యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా చింతపల్లి రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా బుంగ శ్రీనివాస్,రాఘవేందర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు రాచకొండ వర్కంగ్ జర్నలిస్టుల జేఏసీ చైర్మన్ వీ.ఎన్ రాజు, చీఫ్ అడ్వజర్ చామకూర రాజులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సోనియమ్మ ఇచ్చిన తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- టిఆర్ఎస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తిన కోమటిరెడ్డి
- 17న తుక్కుగూడలో జరిగే సభకు కార్యకర్తలు అందరూ హాజరు అవ్వాలి
- నేను నల్లగొండ నుంచి పోటీ చేసేది పక్క



**వలిగొండ శుభ తెలంగాణ :**సోనియా గాంధీ సభకు స్వచ్ఛందంగా రావడానికి మహిళలు,వృద్ధులువాహనాలు పెట్టామని అడుగుతున్నారు.సెప్టెంబర్ 17 వ తేదీన తుక్కుగూడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నాం.కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,పార్టీలకు అతీతంగా ప్రజలు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి.నల్లగొండ నుంచి పోటీ చేసేది పక్కా, యాభై వేల మెజారిటీతో గెలిపించేది పక్కా.ఉద్యోగులకు జీతాలు కొన్ని జిల్లాల్లో ఇంకా పడలేదు.గతంలో కేసీఆర్ కొంగర కలాన్ లో సభ పెడితే,500 కోట్లు ఖర్చు పెడితే నాలుగు లక్షల మంది రాలేదు.కాని ఇప్పుడు సోనియా గాంధీ సభకు పది లక్షల మంది కంటే ఎక్కువే వస్తారు.ఈ దుర్మార్గుడి నుండి రాష్ట్రాన్ని అందరం కలిసి కాపాడుకోవాలి.ఎన్నికలు రాగానే దళితబంధు,బీసిబంధు లాంటి పథకాలు తీసుకువస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాలుగుకొట్ల మంది ప్రజలను కాపాడడం కోసం అధికారంలోకి రావాలి..

కేసిఆర్,కేటీఆర్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వటం లేదో చెప్పాలి.మేము రాష్ట్రంలో ప్రతి ఊరిలో ఇందిరమ్మ ఇళ్లు కట్టాము.మీరు రాష్ట్రంలో మూడు లక్షల ఇళ్లు కట్టామని చెబుతున్నారు.అవి వాళ్ళ కార్యకర్తలకే సరిపోయినవి.

పాలమూరు ప్రాజెక్టుకి 23 మోటర్లు ఉంటే.రేపు ఒక మోటరు ప్రారంభిస్తున్నారు అది ఎన్నికల కోసమే.ఒక రైతు భార్యాభర్తలు కరెంట్ షాక్ తో మృతి చెందారు.అది తెలిసి వారి కుటుంబ సభ్యులను కలవటానికే వచ్చాను.ఉద్యోగ నియామక నోటిఫికేషన్ లు రద్దు చేశారు. కాని మద్యం టెండర్లు విజయవంతం చేశారు.కెసిఆర్ నీకు ఆదాయం వచ్చేవే ముఖ్యమా.కెసిఆర్ వల్ల రాష్ట్రంలో ప్రజలు అడుక్కుతినే పరిస్థితి వస్తుంది. ఎపిలో పార్టీ నష్టపోయినా కూడా తెలంగాణ ఇచ్చారు సోనియా గాంధీ భువనగిరి పట్టణంలో అంబేడ్కర్ భవన్ కి 5 కోట్లు ఇవ్వలేరా..?పట్టణంలో ప్రజల ఆస్తులు కూల్చి నష్టపరిహారం ఇంకా ఇవ్వలేదు.ఈమూడు రోజులు కష్టపడి పని చేసి విజయబేరి సభను విజయవంతం చేద్దాం.40 ఏళ్ల తరువాత భువనగిరి కోటపైన,9 ఏళ్ల తరువాత ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జండా ఎగుర వెద్దాం.నియోజకవర్గ ఇంఛార్జి ఏఐసిసి సభ్యులు చంద్రశేఖర్ 18న భువనగిరికి వస్తున్నారు.పార్టీ నాయకులతో సమావేశంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి జిల్లా అధ్యక్షులు అందెం సంజీవరెడ్డి, భువనగిరి నియోజకవర్గం ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు, నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఎలిమినేటి సురేష్, వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాను గద్దర్ జిల్లాగా ప్రకటించాలి...

**మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు దోమల మల్లేష్ మాదిగ డిమాండ్...**



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ప్రజా యుద్ధనౌక, ప్రజాగాయకుడు గద్దర్ పేరును మేడ్చల్ జిల్లాకు మేడ్చల్ గద్దర్ జిల్లాగా ప్రకటించాలని మాదిగ దండోర వ్యవస్థాపక అధ్యక్షులు దోమల మల్లేష్ మాదిగ డిమాండ్ చేశారు. మలక్‌పేట్ దండోరా రాష్ట్ర కార్యాలయంలో గురువారం గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దోమల మల్లేష్ మాదిగ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ.. ప్రజల పక్షాణ పోరాటం చేసిన మహనీయుడు గద్దర్ అని కొనియాడారు. గద్దర్ వేలాది పాటలు పాడి పేద, బడుగుబలహీన వర్గాల ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. రాజ్యం కక్షగట్టి తనపై కాల్పులు జరిపినా.. తూటా శరీరంలో ఉన్నా తన గళాన్ని ప్రజల కోసం అంకితం చేశారని అన్నారు. నిరంతరం ప్రజల కోసం పరితపించిన మహాయోదుడు గద్దర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం వేలాది పాటలతో జాతిని జాగృతం చేశారని అన్నారు. గద్దర్ జీవిత చరిత్రను భావితరాలకు అందించేందుకు పాఠ్యాంశాలలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పది ఎకరాలలో గద్దర్ స్మృతి వనం నిర్మాంచాలని, గద్దర్ వాడిన గోసి, గొంగడి, దొడ్డు కర్రలను భావి తరాలకు స్ఫూర్తిగా మ్యూజియంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో గద్దర్ ఆశయ సాధన కోసం మాదిగ దండోర ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శ బొజ్జ శ్రీధర్, హైదరాబాద్ అధ్యక్షురాలు మీన శ్రీకాంత్, నాయకులు పోలె అంజయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు శాశ్వత అడ్డాను కేటాయించలని ఎమ్మెల్యే వివేకానంద ఇంటి ముందు ధర్నా...

**ఏఐటీయూసీ,సీఐటీయూ నాయకులు ఉమా మహేష్, కీలుకాని లక్ష్మణ్...**

**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** షాపూర్ నగర్లో గత ముప్పై సంవత్సరాలుగా రోడ్డుపై అడ్డాను ఏర్పరచుకొని జీడిమెట్ల, షాపూర్ నగర్ ప్రాంత ఇండస్ట్రియల్ లో హమాలి పనులు నిర్వహిస్తున్న నాలుగు వందల మంది హమాలి కార్మికులకు శాశ్వత అడ్డా లేకపోవడం వల్ల కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని గత ఎన్నికల సమయంలో గెలిపిస్తే శాశ్వత అడ్డాను ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ నాలుగు సంవత్సరాలైన ఇప్పటి దాకా ఫైల్ కదలలేదని ఇప్పటికైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ నేడు హమాలి కార్మికులు కొంపల్లి లోని ఎమ్మెల్యే వివేకానంద ఇంటి ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కి వినతిపత్రం ఇవ్వగా వచ్చే వారంలోగా కచ్చితంగా స్థలం కేటాయించేలా పనులు చేస్తానని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించుకోవడం జరిగింది.ఈ ఆందోళనలో ఏఐటీయూసీ



జిల్లా అధ్యక్షుడు స్వామి, సీఐటీయూ నాయకులు దేవదానం, ఏఐటీయూసీ,సీఐటీయూ నాయకులు రాము,శ్రీనివాస్, అంజన్న,ఆంజనేయులు,మల్లేష్, చంద్రమౌళి, నర్సింహారెడ్డి, మహేందర్, చంద్రకాంత్, నర్సిరెడ్డి,సత్తిరెడ్డి లతో పాటు సుమారు రెండు వందల మంది పాల్గొన్నారు.

# జాతీయ భాషను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి

- గురుకుల పాఠశాలలో హిందీ దివస్ కార్యక్రమం
- ప్రిన్సిపల్ కే.సరోజమ్మ

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ కే సరోజమ్మ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కే సరోజమ్మ మాట్లాడుతూ హిందీ భాషా ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. హిందీ భాష మన జాతీయభాష అని ప్రతి ఒక్కరు ఈ భాషను నేర్చుకోవడం అవసరమని అన్నారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ కళాఖండాలను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లె పల్లెల్లో బహుజన జెండా ఎగరెయ్యాలే

**ఎర్ర కృష్ణ జాంభవ్**



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పల్లె పల్లెకు బిఎస్పీ ప్రగతి భవన్ కు ఆర్ఎస్పీ యాత్ర 3వ రోజు భాగంగా చింతపల్లి మండలం లో నేల్వలపల్లి ,తిర్మలపురం, గ్రామాలల్లో పర్యటిస్తూన్న బిఎస్పీ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర కృష్ణ జాంభవ్ పర్యటిస్తూ స్టానిక ప్రజల సమస్యలు తెలుసుకుంటూ గ్రామ గ్రామానా పర్యటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్, బీజేపి,కాంగ్రెస్ ,పార్టీలను గ్రామాలల్లోకి రానియ్యకండి అని పిలుపునిచ్చారు. ఆయా పార్టీలు తర తరలుగా మోసం చేయబట్టే ఈ రోజు మన ప్రజలకు ఈ పరిస్థితి ఉన్నదని కాబట్టి వచ్చే ఎన్నికల్లో బిఎస్పీ గెలుపుకు అందరూ సహకరించాలని తెలిపారు. ఇప్పటి నుండే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.గ్రామాలల్లో అభివృద్ధి లేక, కనీస వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక ప్రజాప్రతినిధులు కనీసం వారిని పట్టించుకునే నాథుడే లేదు అని ఇప్పటికైనా ప్రజలు మేల్కొని బిఆర్ఎస్, బీజేపి ,కాంగ్రెస్ పార్టీలను గ్రామాలల్లోకి రానియ్యకండి అని పిలుపునిచ్చారు. దేవరకొండ బిఎస్పి అధ్యక్షులు రామావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రభుత్వాలు బహుజన సమాజాన్ని మోసం చేస్తున్నాయి, . ఈ కార్యక్రమం లో మండలం అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ప్రకాష్ స్వేరో, నాయకులు మంగు నాయక్, అర్జున్, మధు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేద్దాం....



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**సోనియా గాంధీ ముఖ్య అతిథిగా తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించబోయే కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభ విజయవంతం చేయడం కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ శశికళ యాదవ రెడ్డి ముఖ్య అతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి అధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది అమరవీరుల ప్రాణ త్యాగాన్ని గుర్తించి తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించిన మహా తల్లి సోనియమ్మ ఈ నెల 17వ తేదీన హైదరాబాద్ తుక్కుగూడలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివెల్లి,తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుందాం అని పిలుపునిచ్చారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి 150 వాహనాలలో సుమారు 7500 మందితో సభకు వెళ్లనున్నట్లు తెలిపారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com